www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
కర్నూలు, నంద్యాల జిల్లా
వైయస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లా

మార్చి 17,18 డివైఎఫ్ఐ జనచైతన్య జీపు జాతాను జయప్రదం చేయండి

- డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులుముడియం చిన్ని పిలుపునిచ్చారు.

బద్వేల్,మార్చి13.అక్షర టైమ్స్:- డ్రగ్స్,గంజాయి నీ వ్యతిరేకిస్తూ యువతను చైతన్య పరిచే విధంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మార్చి 17,18 న జిల్లా వ్యాప్తంగా జన చైతన్య జీపు జాతా నిర్వహిస్తున్నట్లు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని తెలిపారు. శుక్రవారం డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జన చైతన్య జీపు జాతా పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో యువతను పట్టి పీడిస్తున్న మహమ్మారి డ్రగ్స్ మరియు గంజాయి రెండు అన్నారు.వీటి బారిన పడి యువత తమ ఉజ్వల భవిష్యత్ ను నాశనం చేసుకుంటున్నారని అటు తల్లిదండ్రులకు,ఇటు సమాజానికి పనికిరాకుండా పోతున్నారని అన్నారు.వీటిని అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వాల పై ఉందన్నారు.డ్రగ్స్,గంజాయి మాఫియాను నిర్మూలించాలన్నారు. ప్రభుత్వం మత్తుపదార్థాల వినియోగం వల్ల జరిగే అనర్థాలపై పాఠ్యపుస్తకాల్లో ప్రత్యేక పాఠ్యాంశాన్ని చేర్చాలన్నారు. అలాగే ప్రభుత్వాసుపత్రిలో అత్యాధునిక మత్తు విముక్తి కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జనచైతన్య జీపు జాత ద్వారా యువతను చైతన్య పరుస్తూ ప్రజలకు అవగాహన కార్యక్రమాలు వంటివి నిర్వహిస్తూ వెళ్తామన్నారు. 17న బద్వేలులో జీపు జాత ప్రారంభమై మైదుకూరు ప్రొద్దుటూరు, జమ్మలమడుగు ,కమలాపురం నియోజకవర్గాల మీదుగా వెళుతూ 18వ తేదీ సాయంత్రం జాతా కడపలో ముగుస్తుందన్నారు.ఈ జాతా ను యువత,ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్, ఎస్ కే ఆదిల్, మహిళ కో కన్వీనర్ ఎస్కే ఫాతిమా, పట్టణ ఉపాధ్యక్షులు సి సుధాకర్, రవికుమార్,రమేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

బి.మఠం మండల ఒబిసి అధ్యక్షులుగా సారె రామానాయుడు

- మండల ఓబీసీ అధ్యక్షులు గా సారె రామానాయుడు

బ్రహ్మంగారిమఠం,మార్చి13.అక్షర టైమ్స్:- బ్రహ్మంగారిమఠం మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులుగా సారె రామ నాయుడును నియమించి సాదరంగా ఆహ్వానించినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షులు రొంగల గోపి శ్రీనివాసులు తెలియజేశారు. శుక్రవారం ఆయన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దర్శించుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ బి.మఠం మండలంలో పార్టీని బలోపేతం చేయాలని నాయకులకు కార్యకర్తలకు సూచించారు.ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన సారె రామానాయుడుని దుశ్యాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు వెంకటనాయుడు,ఉపాధ్యక్షులు శ్రీనివాసులు,మహిళా అధ్యక్షురాలు లక్ష్మీదేవి,జిల్లా ఓబీసీ కార్యవర్గ సభ్యులు ఈశ్వరయ్య,బి.మఠం మండల బిజెపి అధ్యక్షులు చంద్ర ఓబులరెడ్డి,బుస్సెట్టి సుధాకర్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామిని దర్శించుకున్న రాష్ట్ర బిజెపి ఓబీసీ అధ్యక్షులు

బ్రహ్మంగారిమఠం,మార్చి13.అక్షర టైమ్స్: పవిత్ర పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠంలోని శ్రీ శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వాముల వారిని శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి ఓబీసీ అధ్యక్షులు రొంగల గోపి శ్రీనివాసులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూత భవిష్యత్ వర్తమాన కాలజ్ఞానం అయినటువంటి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి స్వామివారిని ఈరోజు దర్శించుకోవడం నాకెంతో ఆనందంగా ఉందన్నారు.ఆ మహానుభావుడు చూపిన మార్గంలో మనందరం పయనిశీచి మంచి మార్గంలో నడవాలని ఆయన ప్రజలకు సూచించారు. ఈయన వెంట కడప జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు వెంకట నాయుడు,ఉపాధ్యక్షులు శ్రీనివాసులు,మహిళా అధ్యక్షురాలు లక్ష్మీదేవి,ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు ఈశ్వరయ్య, బి.మఠం మండల బిజెపి అధ్యక్షులు చంద్ర ఓబుల్ రెడ్డి,బి. మఠం ఓబీసీ మోర్చా అధ్యక్షులు సారె రామానాయుడు,బుస్సెట్టి సుధాకర్ మరియు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలి

- సీపీఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్

బ్రహ్మంగారిమఠం,మార్చి13.అక్షర టైమ్స్:- బ్రహ్మంగారి మఠం మండలం తోట్లపల్లి వద్ద నరసింహ రెడ్డి కి చెందిన అరటి పంట అగ్నికి ఆహుతి అయి తోట కాలిపోయిన రైతును రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ డిమాండ్ చేశారు. తోట్లపల్లి వద్ద అగ్నికి ఆహుతి అయిన అరటి తోటను సిపిఎం నాయకులు పరిశీలించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ... బ్రహ్మంగారి మఠం తోట్లపల్లి వద్ద నరసింహారెడ్డి అనే రైతు నాలుగునర్రా ఎకరాలు అరటి తోట సాగుచేసుకుంటూ ఉండగా పంట చేతికి వచ్చే సమయానికి పంట ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతి కావడంతో కావడంతో రైతు ఏమి చేయాలో దిక్కు తోచని స్థితిలో ఉన్నారని వారు తెలిపారు. అప్పు చేసి పంట పండిస్తే పంట చేతికి వచ్చే సమయంలో ఇలా జరగడం దురదృష్టకరం అని వారు అన్నారు. నష్టపోయిన రైతును రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. అరటి తోట ప్రమాదవశాత్తు కాలిపోతే అగ్రికల్చర్ అధికారులు కానీ, ప్రభుత్వ అధికారులు కానీ వెళ్ళి పంటను పరిశీలించి రైతుకు భరోసా ఇవ్వడంలో పూర్తిగా విఫలమయ్యారని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం తమ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని చెప్పుకుంటూ ఉంటే అధికారులు మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని వారు తెలిపారు. మండల అధికారులు తక్షణం స్పందించి కాలిపోయిన పంటను పరిశీలించి రైతును ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అరటి తోట రైతు నరసింహారెడ్డి, సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎర్రంపల్లి అజయ్, చక్రవర్తి బాలయ్య లు పాల్గొన్నారు.

రైతులకు ఆర్థిక భరోసా అన్నదాత సుఖీభవ మూడో విడతలో భాగంగా తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో చెక్కులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపి పార్టీ ఇంచార్జ్ కుడా చైర్మన్ ముక్కా రూపానంద

రైల్వే కోడూరు,మార్చి13.అక్షర టైమ్స్:- రైతుల ఖాతాల్లోకి నిధులు అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో పాల్గొన్న ముక్కా రూపానంద రెడ్డి రైల్వే కోడూర్ మార్కెట్ యార్డ్ అభివృద్ధికి అన్ని విధాల చర్యలు తీసుకుంటాం అని హామీ ఇచ్చిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు మరియు టీడీపీ ఇంచార్జి ముక్కా రూపానంద రెడ్డి రైల్వే కోడూరు పట్టణం ఎంపీడీవో ఆఫీస్ నందు అన్నదాతలకు ఆర్థిక భరోసా కల్పించే అన్నదాత సుఖీభవ మూడవ విడత పంపిణీ కార్యక్రమం తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్,కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం కిసాన్ యోజన మరియు అన్నదాత సుఖీభవ పథకాల కింద ప్రభుత్వం లబ్ధిదారులైన రైతులకు నిధులు జమ చేయడం జరిగింది ఈ పథకాల ద్వారా రైతులకు ఆర్థిక భరోసా కల్పించడం జరుగుతోందని తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ ఇంచార్జి ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. రైతులకు సహాయం చేసే పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తోందని తెలిపారు. రైతుల ఆర్థిక స్థితి మెరుగుపడేలా ప్రభుత్వం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని పేర్కొన్నారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమం లో పలు శాఖ అధికారులు,జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర , మార్కెట్ కమిటీ చైర్మన్ పగడాల వరలక్ష్మి మరియు ఎన్డిఏ కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

శ్రీ శ్రీ శ్రీ అవధూత యోగీంద్ర నారాయణరెడ్డి స్వాములవారి 112వ ఆరాధన మహోత్సవములు

- విద్యుత్ కాంతులతో కళకళలాడుతున్న దేవాలయం
- భక్తుల కోసం అన్ని రకాల ఏర్పాట్లు ,చలువ పందిళ్లు
- జెండా మేరవని కి సిద్ధమవుతున్న కొత్త ఓబుల్ రాజు పల్లె వాసులు
- ఆదివారం నుండి ఉత్సవాలు ప్రారంభం

బ్రహ్మంగారిమఠం,మార్చి13.అక్షర టైమ్స్:- భూత, భవిష్యత్, వర్ధమాన కాలజ్ఞాని జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు సజీవ సమాధి నిష్ఠ వహించిన బ్రహ్మంగారి మఠానికి కూతవేటు దూరంలో ఉన్న శ్రీ వీరబ్రహ్మేంద్ర జలాశయం క్రింద భాగంలో వెలసిన మహిమాన్వితుడు, మహాయోగి పుంగవుడు శ్రీశ్రీశ్రీ అవధూత యోగేంద్ర నారాయణరెడ్డి స్వాములవారి 112వ ఆరాధన మహోత్సవములు ఆదివారం నుండి అంగరంగ వైభవంగా ప్రారంభం కానున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలియజేశారు. ఈ ఉత్సవాల కోసం దేవాలయ ప్రాంగణం విద్యుత్ కాంతులతో అలరారుతోంది. అలాగే ఉత్సవాలలో మొదటి రోజైనా ఆదివారం నాడు జెండా మెరవని కార్యక్రమం కోసం ఓబుల రాజు పల్లె వాసులు సిద్ధమవుతున్నారు. రెండు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలకు జిల్లా నలుమూలల నుండే కాకుండా రాయలసీమ నలు ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు వస్తారని వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేది కోసం చలువ పందిళ్లతో పాటు, అన్ని రకాల ఏర్పాట్లను నిర్వాహకులు సిద్ధం చేశారు.

శ్రీశ్రీశ్రీ అవధూత యోగేంద్ర స్వాముల వారి చరిత్ర విపులంగా...

కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలం కందిమల్లాయపల్లె జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి పరిసర ప్రదేశములన్నియు యోగి పుంగవులకునూ , భక్తాగ్రేసులకునూ, నివాసయోగ్యమై ప్రసిద్ధిగాంచియున్నది అనటంలో సందేహం లేదు. అటువంటి మహనీయులలో శ్రీశ్రీ శ్రీ అవధూత యోగేంద్ర నారాయణరెడ్డి స్వాముల వారు ఒకరు అని చెప్పక తప్పదు. స్వామివారి జన్మస్థానం కడప జిల్లా వీరపునాయుని పల్లె మండలంలోని మిట్టపల్లె గంగిరెడ్డి పల్లె. ఈ మహాయోగి పుంగవుడు బాల్యమునందే ప్రాపంచిక విషయాలను వదిలిపెట్టి వాటి నుండి వేరై అద్వైత దృష్టితో తన మహత్యములను తెలుపుచూ, తనను ఆశ్రయించిన భక్తులకు జ్ఞానోపదేశం వొసంగి వారిని పునీతులుగా కావించుచూ, అనేక గ్రామములు సంచారము చేయుచున్నారు. స్వామివారు ఎక్కువగా కర్నూలు జిల్లా ఎందే సంచారం చేయుచూ అక్కడ అనేక మందికి జ్ఞానోపదేశం వొనర్చి ఉండుట వల్ల స్వామివారిని కర్నూలు నారాయణరెడ్డి స్వామి అని కూడా పిలుస్తూ ఉండేవారు అని పెద్దలు తెలుపుతున్నారు. అటువంటి మహాయోగి పుంగవుడు కడప జిల్లాలో ప్రవేశించి యోగి పుంగవులకు స్థానం ఇదేనని తలంచిన స్వామి వారు శ్రీ ఆనంద నామ సంవత్సరం పాల్గొన బహుళ పక్షమున కందిమల్లాయపల్లె గ్రామమునకు దక్షిణ దిశన సుమారు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉండే ఓబుల రాజు పల్లె గ్రామమునకు వచ్చినట్లు పెద్దలు తెలుపుతున్నారు. అప్పటి గ్రామాధికారి రాజయోగినగు కీర్తి కాయులైన శ్రీ బొమ్ము వీరారెడ్డి ,ఆయన భార్య లక్ష్మాంబ దంపతుల ఆతిథ్యము స్వీకరించి కొంత కాలము అక్కడే ఆశ్రయం పొందినారని తెలుస్తోంది. శ్రీ నారాయణరెడ్డి స్వామి వారి దగ్గరికి అనేకమంది భక్తులు, ప్రజలు వచ్చి వారి వారి గ్రామాలకు రావలెనని ప్రార్థించగా, వారికి తగిన సమాధానం చెప్పిన స్వాములవారు ఓబుల రాజు పల్లెలోనే సమాధి నిష్ట వహించగలచి శ్రీ ఆనంద నామ సంవత్సరం పాల్గొన బహుళ ద్వాదశి శుక్రవారం నాడు భౌతిక దేహం చాలించి మహాసమాధి పొందారు. ఆనాటి నుండి నేటి వరకు బొమ్ము వీరారెడ్డి జీవించి ఉన్నంతవరకు వారును ఆ తరువాత వారి కుమారులైన బొమ్ము పెద్ద వీరారెడ్డి, బొమ్ము రామారెడ్డి, బొమ్ము పోల్ రెడ్డి గారు, వారి తదనంతరం వారి కుమారులైన వారు ప్రస్తుతం శ్రీ అవధూత యోగేంద్ర నారాయణ రెడ్డి స్వాముల వారి ఆరాధన ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు.

అవధూత యోగీంద్ర నారాయణ రెడ్డి స్వాముల వారు చూపిన మహిమలు:

శ్రీశ్రీశ్రీ అవధూత యోగేంద్ర నారాయణుడి స్వాముల వారు కడప జిల్లాకు రావాలని అనుకున్నప్పుడు, స్వామి వారు రైలులో ప్రయాణించేటప్పుడు, రైలు తనిఖీ అధికారులు శ్రీ స్వామి వారిని కూడా టిక్కెట్టు అడిగినారని, అయితే స్వామి నుండి సమాధానం లేదని, కావున తర్వాత స్టేషన్లో రైలు నుండి స్వామివారిని అధికారులు దించి వేశారన్నారు. స్వామివారు ఆ సందర్భంలో ఆయన ధోరణిలో" టిక్కెట్లు లేకుంటే బిక్కెట్టే కదరా" అని అనుకుంటూ రైలు దిగి దగ్గరలో ఉన్న చెట్టు నీడన విశ్రాంతి తీసుకున్నారన్నారు. అంతే రైలు కదలక అలాగే నిలిచిపోయినది. ప్రయాణికులలో కొందరు పెద్దలు వీరు మహాయోగి పుంగవులని రైలు నుంచి దించినారు. కాబట్టే రైలు కదలలేదు అని అందరూ కలసి స్వామి వారిని వేడుకుని తిరిగి రైలు ఎక్కమని వేడుకొన్నారు. అందుకు స్వామి వారు సమ్మతించి రైలు ఎక్కగా వెంటనే రైలు కదిలిందని ఇటువంటి మహత్యాలు అనేకం జరిగి ఉన్నవని ఇవి కేవలం మచ్చుకు మాత్రమే అన్నారు. అయితే శ్రీ నారాయణరెడ్డి స్వాముల వారు సమాధి అయిన ఆలయం బ్రహ్మం సాగర్ లో మునిగిపోయిన విషయం భక్తులందరికీ తెలిసినదే. కాబట్టి వారి ఆలయమును బ్రహ్మం సాగర్ ఎడమ కాలు వద్ద ఆహ్లాదకరమైన వాతావరణంలో నూతనంగా అత్యాధునికంగా నిర్మించబడి ఉన్నది. స్వామివారిని తలుచుకున్న ఆయన సన్నిధానానికి వెళ్లి స్వామి వారిని దర్శించుకున్న భక్తులు అనుకున్న అన్ని కార్యక్రమాలు,పనులు బాగా నెరవేరుతాయి అనేటువంటి నానుడి ఈ ప్రాంత ప్రజలలో బాగా నమ్మకం ఉన్నది. అందుకే బ్రహ్మం సాగర్ ప్రాంతంలో ఉన్న శ్రీ అవధూత నారాయణరెడ్డి స్వాముల వారి ఉత్సవాలు ప్రతి ఏడాది అంగరంగ వైభవంగా నిర్వహిస్తుంటారు. ఈ ఉత్సవాలకు కడప జిల్లాతో పాటు రాయలసీమ జిల్లాల నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరిస్తుంటారు.

స్వామివారి ఆరాధన మహోత్సవాలు:

మహిమాన్వితుడు యోగి పొంగవుడైన శ్రీశ్రీశ్రీ అవధూత యోగేంద్ర నారాయణరెడ్డి స్వాముల వారి 112వ ఆరాధన మహోత్సవాలలో భాగంగా 15వ తేదీ ఆదివారం ఉదయం 6 గంటలకు గణపతి పూజ, శ్రీ స్వాముల వారికి ప్రత్యేక అభిషేకములు, 9 గంటలకు సత్యనారాయణ స్వాముల వారి వ్రతము, 11 గంటలకు హోమము, సాయంత్రం నాలుగు గంటల నుండి బ్రహ్మనీ సేవా సమితి కడప వారిచే కరుణ గమన, ప్రొద్దుటూరు వారిచే, శ్రీ కౌసల్య సుప్రజ రామ ఆర్టిప వారిచే, అలాగే పోరుమామిళ్ల, మైదుకూరు, బ్రహ్మంగారిమఠం వారిచే కోలాటం భజన బృందములు ఏర్పాటు చేయడమైనది. రాత్రి 8 గంటలకు వీరబ్రహ్మేంద్ర నగర్ రామాలయం నుండి మరియు కొత్త ఓబుల రాజు పల్లె రామాలయం నుండి జెండా మెరవని శ్రీ నారాయణ స్వామి వారి సన్నిధానంలకు బయలుదేరుతుంది. అలాగే రాత్రి 10 గంటల నుండి ప్రవీణ హరికథ భారతి, హరికథ చూడామణి, అనర్గల కంఠామృత నాట్య మయూరి, శ్రీమతి మందుల భాగవతారిని చే హరికథా కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది.

16వ తేదీ సోమవారం తెల్లవారుజామున నాలుగు గంటల నుండి శ్రీశ్రీశ్రీ అవధూత యోగేంద్ర నారాయణరెడ్డి స్వాముల వారి గజవాహనోత్సవం నిర్వహిస్తారు. అనంతరం స్వామివారికి మహా నివేదన సమర్పిస్తారు. రెండు రోజులపాటు జరిగే స్వామి వారి ఆరాధన ఉత్సవాలలో ప్రతిరోజు నాదస్వరం మరియు బ్యాండ్ బృందములు వాయించుటకుగాను మున్నెల్లి ,బాకరాపేట ,గుడిపాడు, పెద్ద చియ్యపాడు, కలసపాడు నరవ, భీమ లింగాయ పల్లె, మరియు కంభం వారి బ్యాండ్ బృందములు మరియు నాదస్వరములు స్వామివారి సేవలో పాల్గొని వాయించడం ప్రతి ఏడాది జరుగుతూ ఉంటుంది. ఉత్సవాలకు వచ్చే భక్తాదుల కోసం మైదుకూరు బద్వేలు డిపోల నుండి ఏపీఎస్ఆర్టీసీ వారు బ్రహ్మంగారి మఠం నుండి శ్రీ నారాయణ రెడ్డి స్వాముల వారి మఠం వరకు బస్సుల సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. ఉత్సవాలకు వచ్చే భక్తాదుల కోసం ఆదివారం సోమవారం రెండు రోజులపాటు ఉదయం నుండి రాత్రి వరకు నిత్య అన్నదానం సౌకర్యం నిర్వాహకులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కావున ఈ ఆరాధన ఉత్సవాలలో ప్రజలు భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ నిర్వాహకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఎల్పీజీ గ్యాస్ ధరల పెంపు- వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

- జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్

నంద్యాల,మార్చి13.అక్షర టైమ్స్:- నంద్యాల జిల్లాలోని గ్యాస్ వినియోగదారులకు తెలియజేయడమేమనగా, ఆయిల్ కంపెనీల నుండి అందిన సమాచారం మేరకు డొమెస్టిక్ ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ధరపై అదనంగా రూ.60/- మరియు కమర్షియల్ ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ధరపై అదనంగా రూ.115/- పెంపు జరిగినట్లు తెలియజేయబడిందని జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం జిల్లాలోని ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్ల వద్ద తగినంత గ్యాస్ నిల్వలు ఉన్నందున గ్యాస్ వినియోగదారులు ఎటువంటి ఆందోళనకు గురికావలసిన అవసరం లేదని తెలిపారు. అవసరానికి మించిన అదనపు బుకింగ్స్ చేయకుండా వినియోగదారులు సహకరించాలని కోరారు.అలాగే, గృహ వినియోగం కోసం కేటాయించిన డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను హోటల్స్, టిఫిన్ సెంటర్లు లేదా ఇతర వాణిజ్య అవసరాలకు విక్రయించినట్లు తెలిసిన పక్షంలో, సంబంధిత వినియోగదారుల గ్యాస్ సబ్సిడీ నిలిపివేయడమే కాకుండా వారి గ్యాస్ కనెక్షన్ రద్దు చేయుటకు తగిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఇక ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లు కూడా ఎట్టి పరిస్థితుల్లోనూ డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు మళ్లించకుండా కట్టుదిట్టమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ విషయంలో నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే సంబంధిత డిస్ట్రిబ్యూటర్లపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా వారి లైసెన్సులు కూడా రద్దు చేయబడతాయని తెలిపారు. అదేవిధంగా, గ్యాస్ డెలివరీ సమయంలో వినియోగదారులు బిల్లులో పేర్కొన్న మొత్తానికి మించి డెలివరీ బాయ్స్‌కు ఎటువంటి అదనపు చెల్లింపులు చేయవలసిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఎవరైనా డెలివరీ సిబ్బంది వినియోగదారులతో అమర్యాదగా ప్రవర్తించినా లేదా బిల్లులో ఉన్న మొత్తానికి మించి డబ్బులు డిమాండ్ చేసినా వెంటనే సంబంధిత పౌర సరఫరాల శాఖ డిప్యూటీ తహశీల్దారు, మండల తహశీల్దారు, జిల్లా పౌరసరఫరాల అధికారి లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1967 కు ఫిర్యాదు చేయవలసిందిగా జాయింట్ కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం: మంత్రి ఎన్ఎండి ఫరూక్

- బిల్లాపురం గ్రామంలో ఘనంగా 'అన్నదాత సుఖీభవ -- పి.ఎం కిసాన్' నిధుల పంపిణీ కార్యక్రమం
- ముఖ్యఅతిథిలుగా పాల్గొన్న మంత్రి ఫరూక్ , జిల్లా కలెక్టర్ రాజకుమారి

నంద్యాల,మార్చి13.అక్షర టైమ్స్:- నంద్యాల మండలం బిల్లాపురం గ్రామంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 'అన్నదాత సుఖీభవ -- పి.ఎం కిసాన్' పథకం మూడవ విడత నిధుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజాకుమారి ముఖ్య అతిథిలుగా విచ్చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ గతంలో ఇచ్చిన హామీ మేరకు 'అన్నదాత సుఖీభవ' పథకం ద్వారా ప్రతి రైతు కుటుంబానికి పెట్టుబడి సాయం అందిస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పి.ఎం కిసాన్ నిధులకు తోడుగా రాష్ట్ర ప్రభుత్వం కూడా నిధులను జోడించి రైతులకు అండగా నిలుస్తోందని తెలిపారు. ఎక్కడా మధ్యవర్తుల ప్రమేయం లేకుండా, అవినీతికి తావులేకుండా పారదర్శక పద్ధతిలో నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లోకే ఈ నగదు జమ అవుతుందని తెలిపారు. వ్యవసాయ పనులు మొదలయ్యే సమయానికి ఈ నిధులు అందడం వల్ల రైతులు అప్పుల బారిన పడకుండా తమ అవసరాలను తీర్చుకోగలుగుతారని అన్నారు. సాగునీరు, ఎరువులు, విత్తనాల సరఫరాలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటోందని, నంద్యాల జిల్లాను వ్యవసాయ రంగంలో మేటిగా తీర్చిదిద్దుతామని తెలిపారు జిల్లా కలెక్టర్ రాజాకుమారి మాట్లాడుతూ అర్హులైన ప్రతి రైతుకు ఈ పథకం అందేలా జిల్లా యంత్రాంగం పారదర్శకంగా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిల్లాపురం గ్రామ టీడీపీ ఇంచార్జి చిలకల చిన్నయ్య, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ సురేష్ కుమార్, గౌడ్ కన్నాయోహన్,రామకృష్ణారెడ్డి, రంగ ప్రసాద్, పుల్లయ్య, మునగాల విశ్వనాథ్ రెడ్డి, తులసీశ్వర్ రెడ్డి, బుగ్గ రాముడు, ఇమ్మడి శ్రీనివాసులు, బాలరాజు, బోప్ప బాలుడు, రాజగోపాల్ స్థానిక ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు మరియు బిల్లాపురం గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రంజాన్ తోఫా అందించిన నారాయణ పాండే స్కూల్

- రంజాన్ సందర్భంగా 250 మంది పేదలకు సహాయం

- ఎన్జీవో ఎస్ కాలనీ నారాయణ పాండే హై స్కూల్లో ఘనంగా ఈద్ కిట్ల పంపిణీ

నంద్యాల,మార్చి13.అక్షర టైమ్స్:- నంద్యాల పట్టణం ఎన్జీవోస్ కాలనీలో ని నారాయణ పాండే హై స్కూల్ అధ్యక్షులు వి ఖాజా హుస్సేన్ మరియు పాఠశాల డైరెక్టర్ డాక్టర్ యాకూబ్ పాఠశాల కరస్పాండెంట్ ఇషాక్ వలి ఆధ్వర్యంలో ఈద్ కిట్ ల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఈఇమామ్ వఖాతిబ్ హఫీజ్ షేక్ హిదాయతుల్లా సాహెబ్ మరియు మౌలానా బషీర్ అహ్మ ద్ పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ యాకూబు మాట్లాడుతూ రంజాన్ పండగని పురస్కరించుకొని ఆదాయం రెండున్నర పర్సెంట్ జకాత్ రూపంలో తీసి నటువంటి నిధి ద్వారా ఈద్ కిట్లను పంపిణీ చేయడం జరిగింది, పండగని సుఖసంతోషాలతో ఆనందదాయంగా జరుపుకోవాలని అల్లా ఆదేశాల మేరకు మా నారాయణ పాఠశాలలో గత నాలుగు సంవత్సరాలు నుండి దాదాపుగా 250 మంది పేదలు వితంతువులకు ఈ కిట్ల పంపిణీ చేయడం జరిగింది . ఈ కిట్ల ఉద్దేశం అల్లా ఆదేశాల మేరకు నిరుపేదలు కూడా పండుగ సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఇవ్వడం జరిగింది ఇందులో దాదాపుగా 13 రకాల వస్తువులను కిట్ రూపంలో ఇవ్వడం జరిగింది. ముఖ్యఅతిథి అయినటువంటి ఈఇమామ్ వఖాతిబ్ హఫీజ్ షేక్ హిదాయతుల్లా సాహెబ్ మాట్లాడుతూ ఈ యొక్క పాఠశాలలో ఈద్ కిట్ల పంపిణీ గత నాలుగు సంవత్సరాలుగా డాక్టర్ యాకూబ్ మరియు ఇషాక్ వలి వీరిద్దరి ఆధ్వర్యంలో పాఠశాలలో దాదాపుగా 500 కిట్లను పంపిణీ చేయడం జరిగింది అని వీరు చేసినటువంటి యొక్క గొప్ప కార్యానికి ఆ అల్లా యొక్క దువా దీవెనలు ఎల్లప్పుడూ వీరితో ఉండాలని విరు మరెన్నో మంచి కార్యక్రమాలు చేపట్టాలని చెప్పడం జరిగింది మౌలానా బషీర్ అహ్మద్ మాట్లాడుతూ యొక్క రంజాన్ నెల చాలా పవిత్రమైనదని ఈ నెలలో చాలామంది దానధర్మాలు చేసి అల్లా యొక్క కృపకు పాత్రులు అవుతారని ఈ నెలలో ప్రతి ముస్లిం కూడా ఉపవాసాలు నమాజ్ చేసి ఖురాన్ పఠించడం జరుగుతుందని అదేవిధంగా జకాతు ఇవ్వడం ద్వారా పేద ప్రజలకు వాళ్లు కూడా సుఖ సంతోషాలతో పండగ జరుపుకుంటారని చెప్పడం జరిగింది పాఠశాల యాజమాన్యం కేవలం ధార్మికంగా ఆధ్యాత్మికంగా కాకుండా విద్యాపరంగా కూడా పాఠశాలలో ఉన్నతమైన విద్యని పిల్లలకు అందిస్తున్నారని ఎవరైనా పేద విద్యార్థులు ఉంటే వారికి ఫీజులో రాయితీ కూడా ఇవ్వడం జరుగుతుందని వివరించారు ఈ కార్యక్రమంలో తాహేరా సుల్తానా హెయిర్ సుల్తాన్ ఎడ్యుకేషనల్ సొసైటీ మెంబర్ వి యూసుఫ్ సాయి వాణి పాఠశాల కరస్పాండెంట్ హుస్సేన్ బాషా మరియు నారాయణ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసిన కూటమి ప్రభుత్వం



ఆదోని,మార్చి13.అక్షరటైమ్స్:- ఆదోని మండలం పరిధిలో విరుపాపురం గ్రామంలో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం ద్వారాఅర్హులైన రైతన్నల ఖాతాలో శుక్రవారం10 కోట్ల 38 లక్షల రూపాయలు నిధులను రైతన్న ఖాతాలో జమ చేయడమైనది. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసి ఆది కృష్ణమ్మ మాట్లాడుతూ. రాష్ట్రంలో సాగు భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి, అటవీ భూమి సాగుదారుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోంది అని తెలిపారు. ఈ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం 14,000, కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ ద్వారా 6,000 కలిపి ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి 20,000 రూపాయలు ఆర్థిక సాయం అందిస్తుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు మూడవ విడత కింద 46,85,838 మంది రైతన్న ఖాతాలోకి 2,675.97 కోట్ల నిధులు వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు విడుదలైన నిధులను పరిశీలిస్తే. ఆగస్టు 2న మొదటి విడతగా 3,174.43 కోట్లు నవంబర్ 19న రెండో విడతగా 3,135.01 కోట్లు ఇలా రెండు విడతల్లో కలిపి 6,309.44 కోట్లు ఇప్పటికే రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఈ పథకం ద్వారా సుమారు 46,80,000 మంది రైతులు లబ్ధి పొందుతుండగా, మొత్తం 2,008 కోట్ల బడ్జెట్ కేటాయించబడిందని పేర్కొన్నారు. కర్నూలు జిల్లాలో మొత్తం 2,72,757 మంది రైతులు లబ్ధి పొందుతుండగా, వారికి 154.94 కోట్ల నిధులు అందుతున్నాయని తెలిపారు. అలాగే ఆదోని నియోజకవర్గం పరిధిలో 1,872 మంది రైతులు లబ్ధి పొందుతుండగా, వారికి 10.38 కోట్ల రూపాయలు నిధులనురైతన్న ఖాతాలో జమ చేయడమైనది అని వెల్లడించారు. రైతు దేశానికి వెన్నెముక అని చెప్పడమే కాదు, రైతు చేతిలో నేరుగా డబ్బు చేరే విధంగా సంక్షేమ పథకాలను అమలు చేయడం కూటమి ప్రభుత్వ ప్రత్యేకత అని గుడిసి ఆది కృష్ణమ్మ అన్నారు. రైతు బలపడితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని, రాష్ట్ర అభివృద్ధి వేగవంతం అవుతుందని తెలిపారు. "అన్నదాత సంతోషమే రాష్ట్ర సమృద్ధికి పునాది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అజయ్ కుమార్,ఎమ్మెల్యే పార్థసారథి, తాసిల్దార్ శేషప ణి, వ్యవసాయ శాఖ ఏడిఏ బాలవర్ధరాజు, ఏవో సుధాకర్,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఆథూరి విజయకృష్ణ, బిజెపి నాయకులు నీలకంఠ, బెస్త రామాంజనేయులు, గ్రామ సర్పంచ్ ప్రహ్లాద కూటమి నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

ఆదోనిలో నూతనంగా నిర్మించిన ప్రసూన గ్యాస్ట్రోడపీడియాట్రిక్ కేర్ హాస్పిటల్ ను ఎమ్మెల్యే పార్థసారథి చేతుల మీదగాప్రారంభం

ఆదోని,మార్చ్13.అక్షర టైమ్స్:- ఆదోని పట్టణంలో ఎస్కేడీ కాలనీ జీరో రోడ్డు నందు నూతనంగా నిర్మించిన ప్రసూన గ్యాస్ట్రో డపీడియాట్రిక్ కేర్ హాస్పిటల్ ప్రారంభానికి విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి కి హాస్పిటల్ యాజమాన్యం స్వాగతం పలికారు అనంతరం గ్యాస్ట్రో డ పిడియాట్రిక్ కేర్ హాస్పిటల్ ను ఎమ్మెల్యే పార్థసారథి చేతల మీదుగా ప్రారంభించారు. హాస్పిటల్ యాజమాన్యం ఎమ్మెల్యే పార్థసారథి కి శాలువా కప్పి పూలమాలతో సన్మానం చేసినారు. ఎమ్మెల్యే పార్థసారథి హాస్పిటల్ లో వైద్య పరికరాలను పరిశీలించారు.గ్యాస్ట్రో నిపుణులు డాక్టర్ ప్రసూన, శిశు వైద్య నిపుణులు డాక్టర్ హరిహరన్ యాకె అనుభవం 24 గంటల పాటు అందుబాటులో ఉండి అత్యాధునిక చికిత్స అందిస్తామన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని హాస్పిటల్ యాజమాన్యం తెలిపింది.గ్యాస్ట్రోఎంటరాలజిస్టు డా"సి. హెచ్.ప్రసూన మాట్లాడుతూ అన్నవాహిక, కడుపు, చిన్న ప్రేగు, పెద్దప్రేగు, పురీషనాళం, క్లోమం, పిత్తాశయం, పిత్త వాహికలు మరియు కాలేయంతో సహా జీర్ణవ్యవస్థను ప్రభావితం చేసే పూర్తి స్థాయి రుగ్మతలను నిర్ధారించడం మరియు చికిత్స చేయడంలో ప్రత్యేకత కలిగి ఉంది. పెడియాట్రిక్ డాక్టర్ పి.హరిహరన్ మాట్లాడుతూ పురిటి పిల్లలు మరియు చిన్నపిల్లలో బరువు తక్కువగా పుట్టిన పిల్లలకు, ఉమ్మనీరు మింగిన కేసులు, వాంతులు ,విరోచనాలు, నిమోనియా, మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, పసిరికలు, చికెన్ గున్యా, మూర్చ వ్యాధి అన్ని రకాల విష జ్వరాలకు ప్రత్యేకంగా చూడబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ యాజమాన్యం సిబ్బంది పాల్గొన్నారు.

రజక భవన ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంజీరా సీడ్స్ అధినేత రామ మద్దిలేటి

నంద్యాల,మార్చి13.అక్షర టైమ్స్:- గుంటూరు జిల్లాలోని పశ్చిమ నియోజవర్గం నందు రజక భవన ప్రారంభోత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే అయినటువంటి మాధవి ముఖ్యఅతిథిగా పాల్గొని, ఇలాంటి కార్యక్రమాలను ఆంధ్రప్రదేశ్లోని రజకులందరు ఐకమత్యంగా ఉండి,ప్రతి జిల్లాలో ఇలాంటి రజక భవనాలను నిర్మించాలని, ఆంధ్రప్రదేశ్లోని రజకులందరూ ప్రతి ఒక రజక పిల్లలందరినీ ఉన్నతమైన చదువులు చదివించాలన్నారు. అలాగే రజకులందరూ సామాజికంగా, ఆర్థికంగా రాజకీయంగా, ఐకమత్యంగా ఉండి సాధించాలన్నారు.గుంటూరు జిల్లా రజక నాయకుల ఆహ్వానం మేరకు పాల్గొన్న మంజీరా సీడ్స్ అధినేత రామ మద్దిలేటి మాట్లాడుతూ కర్నూలు ఉమ్మడి జిల్లాలోని సీనియర్ రజక నాయకులందరూ గతంలో చాకిరేవు కాదు, చదువుకుందాం రా అనే కార్యక్రమాలు విరివిగా చేయడం జరిగిందని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే కి ఈ సభాముఖంగా తెలియజేయడం జరిగినది. మేడం గారు చెప్పినట్టు చదువుతూనే ఉన్నతమైన బాటలకు అవకాశాలు ఎక్కువ ఉంటాయని ఆయన అన్నారు. గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మాధవి ని సకుటుంబంగా నంద్యాలకు వారి స్వగృహమునకు రావాల్సిందిగా ప్రత్యేకంగా మంజీర సీడ్స్ అధినేత రామ మద్దిలేటి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ జిల్లాల రజక నాయకులందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది.

ఒక్క రూపాయికే రుచికరమైన భోజనం(అన్నం,పప్పు,కర్రీ) ప్రారంభం

- నంద్యాల వాసి ప్రముఖ వ్యాపారవేత్త,సామాజికవేత్త గోళ్ళ రాజేష్

నంద్యాల,మార్చి13.అక్షర టైమ్స్: నంద్యాల పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదురుగా సంఘమిత్ర బాలుర గృహం పక్కన సలీం నగర్ వెళ్లే దారిలో నాలుగు నెలలుగా ఒక్క రూపాయికే ప్లేట్ పుల్కాకర్రీ, పప్పు, ఒక్క రూపాయికే కలర్ రైస్,కర్రీ, 1రూపాయికే జొన్న రొట్టె, పప్పు నిరంతరాయంగా కొనసాగుతా ఉన్న నేపథ్యంలో ఈరోజు వినూత్నంగా కేవలం ఒక్క రూపాయికే రుచికరమైన భోజనం ప్రారంభించారు. నంద్యాల వాసి ప్రముఖ వ్యాపారవేత్త, సామాజికవేత్త గోళ్ళ రాజేష్. ఎంతో మంది ప్రజలు నంద్యాల జిల్లా లోని ప్రధాన ప్రభుత్వ కార్యాలయాలకు తమపని కొరకు ఎంతోమంది వస్తూ ఉంటారు.అలాంటి సమయంలో వారందరికీ కమ్మని రుచికరమైనటువంటి భోజనం అతి తక్కువ ధరలో అందించాలని అటువంటి సదుద్దేశంతో ఇప్పటికే పుల్కాలు,కలర్ రైస్ జొన్న రొట్టెలు అందిస్తున్న విషయం నంద్యాల నియోజకవర్గ ప్రజలందరికీ తెలిసిన విషయమే ఈరోజు నుండి కేవలం ఒక్క రూపాయికే రుచికరమైన భోజనం అందించాలని సంకల్పంతో ఒక్క రూపాయికే భోజనం ప్రారంభించారు. ఈ విషయాన్ని నంద్యాల నియోజకవర్గంలోకి తెలియజేయడం చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నాము. ఈ కార్యక్రమాలన్ని సజావుగా ముందుకు వెళ్లడానికి నంద్యాల నియోజకవర్గ పెద్దలు,మా శ్రేయోభిలాషులు,స్నేహితులు,ప్రజలు అందరూ మాకు అన్ని వివరాలు మాకు సహకరిస్తున్నందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామన్నారు.

వేసవిలో జాగ్రత్తలు తీసుకోండి- ఆరోగ్యంగా ఉండండి

- మలేరియా సబ్ యూనిట్ అధికారి టి.నరసింహారెడ్డి

బద్వేల్,మార్చి13.అక్షర టైమ్స్:- ఎండలు రోజు రోజుకు పెరుగుతున్నందున ,అందుకు తగ్గట్టు జాగ్రత్తలను పాటిస్తే ఆరోగ్యంగా ఉండవచ్చని, మలేరియా సబ్ యూనిట్ అధికారి టి. నర్సింహారెడ్డి అన్నారు.శుక్రవారం బద్వేల్ మండలం అనంతరాజుపురంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. వైద్య సిబ్బంది లార్వా ,ఫీవర్, ఇంటింటి సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ ఎండలలో తేలికపాటి ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు. మజ్జిగ,బెంకాయ నీళ్లు ఓఆర్ఎస్ ప్యాకెట్లను త్రాగాలన్నారు. అలాగే దోమలు కుట్టకుండా చూసుకోవాలన్నారు. దోమల వలన డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, తదితర విషజ్వరాలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. త్రాగునీరు కలుషితం కాకుండా ఎక్కువ పైపులైన్ పై దృష్టి పెట్టాలన్నారు.పైపు లీక్ అయినచోట్ల పై అధికారుల దృష్టికి తీసుకుపోవాలన్నారు. ప్రజల వద్దకే వైద్యం అందుతుందని, 104, 108, విలేజ్ హెల్త్ క్లినిక్లు అందుబాటులో ఉన్నాయని, ప్రైవేట్ ఆస్పత్రులకు పోయి వేల రూపాయలు పోగొట్టుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్దన్ రావు, సిహెచ్ఓ శిరీష, వైద్య సిబ్బంది లక్ష్మీనారాయణమ్మ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

14 -15 సంవత్సరాల బాలికలకు హెచ్.పి.వి వ్యాక్సిన్ తప్పక ఇప్పించాలి

- మున్సిపల్ కమీషనర్ నరసింహారెడ్డి

బద్వేల్,మార్చి13.అక్షర టైమ్స్:- 14 - 15 సంవత్సరాల బాలికలకు హెచ్.పి.వి వ్యాక్సిన్ తప్పక ఇప్పించాలని మున్సిపల్ కమీషనర్ నరసింహారెడ్డి తెలిపారు. శుక్రవారం బద్వేల్ పట్టణంలోని గాంధీనగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణకు సంబంధించి బాలికలకు హెచ్.పి.వి టీకా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమీషనర్ నరసింహారెడ్డి ముఖ్య అతిథి గా హాజరయ్యారు.14 సంవత్సరాల నుండి 15 సంవత్సరాల మధ్య బాలికలకు హెచ్.పి.వి టీకా వేయడం ద్వారా గర్భాశయ ముఖ క్యాన్సర్ను నివారించవచ్చని వైద్యులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా టీకా వేయించుకోవాలని సూచించారు.అనంతరం మార్చి 8 ఉమెన్స్ డే కి అనుబంధంగా లీడ్స్ స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా పట్టణంలో విశిష్ట సేవలు అందించిన డాక్టర్ పద్మావతి ని, డాక్టర్ లక్ష్మీదేవి ని, డాక్టర్ సౌమ్య ని మున్సిపల్ కమీషనర్ నరసింహారెడ్డి సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా లబ్ధిదారికి ఆర్థిక సహాయం

ఓబులవారిపల్లి, మార్చ్13.అక్షర టైమ్స్:- ఓబులువారిపల్లి మండలం, బలిరెడ్డి పల్లి కి చెందిన గజ్జల రమణ రెడ్డి కి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.50,524 విలువైన చెక్కును వారి నివాసం వద్ద రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ అవసరంలో ఉన్న కుటుంబాలకి ప్రభుత్వం అండగా నిలవడం తమ ప్రధాన బాధ్యత . ప్రజలు ఆరోగ్య సమస్యలు లేదా ఇతర అత్యవసర పరిస్థితుల్లో ఇబ్బంది పడకుండా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.ప్రజల సమస్యలను దగ్గరుండి తెలుసుకొని వాటికి పరిష్కారం చూపించడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్డిఎ కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కోవొత్తులతో నివాళులు

ఆళ్లగడ్డ,మార్చి13.అక్షర టైమ్స్:- ఇరాన్ పై ఇజ్రాయిల్ అమెరికా దాడిని ఖండిస్తూ, పాఠశాల జరుగుతుండగా 160 మంది బాలికలు ఇజ్రాయిల్ అమెరికా దాడిలో మరణించిన వారికి నివాళిగా, యుద్ధం ఆపాలని నినదిస్తూ ఆళ్లగడ్డ మండల కమిటీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళులు నిర్వహించారని ఎఫ్ఎస్ఐ మండల కార్యదర్శి లతీఫ్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యుద్ధం వద్దు ప్రపంచం శాంతి కావాలని, మానవ మనుగడ అభివృద్ధి కావాలని వారన్నారు,యుద్ధాల వల్లన ఆర్థిక సంక్షభం, ప్రాణ నష్టాలు తప్పా ప్రజా సంక్షేమం ఉండదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయుకులు తదితరులు పాల్గొన్నారు.

కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన బిజెపి శ్రేణులు

కర్నూలు,మార్చి13.అక్షర టైమ్స్:- కర్నూలు జిల్లా భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో, జిల్లా కుమ్మర సంక్షేమ సంఘం సహకారంతో తొలి తెలుగు మహిళా కవయిత్రి ఆతుకూరి మొల్ల జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా శరీన్ నగర్లో ఉన్న శాలివాహన కళ్యాణ మండపశేలో జయంతి వేడుకలు నిర్వహించారు. మొల్ల సేవలు చిరస్మరణీయం ఈ సందర్భంగా మొల్ల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బిజెపి నాయకులు అనంతరం నాయకులు మాట్లాడుతూ తెలుగు సాహితీ వనంలో మొల్ల రామాయణం ద్వారా తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న మొల్ల, మహిళా లోకానికే గర్వకారణమని కొనియాడారు. ఆమె పట్టుదల మరియు సాహిత్య కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బంగారప్ప, ఓబీసీ మోర్చా జోనల్ ఇంచార్జి, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు లక్ష్మయ్య , ఏవి సురేష్ వార్డ్ కౌన్సిలర్, బిజెపి కర్నూలు జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు, అశోక్,జిల్లా ఇంచార్జి నాగన్న,జిల్లా శాలివాహన సంఘం అధ్యక్షులు వీరితో పాటు జిల్లా ఓబీసీ మోర్చా కార్యకర్తలు, జిల్లా కుమ్మరి సంఘం నాయకులు, సభ్యులు మరియు శాలివాహన కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దివ్యాంగ బాలికలు వృత్తి నైపుణ్య శిక్షణతో పాటు ఉన్నత చదువులు కొనసాగించాలి: డాక్టర్ మాధవి, డాక్టర్ నర్మద

నంద్యాల,మార్చి13.అక్షర టైమ్స్:- అంతర్జాతీయ మహిళా వారోత్సవాలలో భాగంగా నంద్యాల ఐఎంఏ మహిళా వైద్య విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక అయ్యలూరు మెట్ట వద్ద ఉన్న నవజీవన్ బధిరుల పాఠశాల బాలికలకు కుట్టు నైపుణ్య శిక్షణ కోసం రెండు కుట్టు మిషన్లు విరాళంగా అందజేశారు. నంద్యాల మహిళా వైద్య విభాగం గౌరవ అధ్యక్షురాలు డాక్టర్ నర్మద, అధ్యక్షురాలు డాక్టర్ మాధవి ల సౌజన్యంతో ఈ కుట్టు మిషన్లు అందజేశారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు,ఐఎంఏ కేంద్ర కమిటీ సభ్యులు డాక్టర్ రవికృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ నంద్యాల మహిళా వైద్యులు ఆసుపత్రులలో వైద్య సేవలు అందించడంతోపాటు సామాజిక బాధ్యతలో భాగంగా విస్తృత సేవా కార్యక్రమాల నిర్వహణకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. డాక్టర్ మాధవి, డాక్టర్ నర్మద మాట్లాడుతూ దివ్యాంగ బాలికలు వృత్తి నైపుణ్య శిక్షణతో పాటు ఉన్నత చదువులు కొనసాగించడం అవసరం అన్నారు. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు అందించే సహకారం వినియోగించుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. వారి అభివృద్ధికి తమ సహకారం కొనసాగిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో నవజీవన్ బధిరుల పాఠశాల బాల బాలికలు, పాఠశాల నిర్వాహకులు భాస్కర్,రాజశేఖర్, సిస్టర్ జ్యోతి, సిబ్బంది పాల్గొన్నారు.

PRINTED, PUBLISHED AND OWNER BY B.JAVEED BASHA Printed at M/S Aliya Publication, #7/235 - A Maniyar Street,Near Main Bazar,Tadipatri -515411,Anantapur District Andra Pradesh, Published at M/S Aliya Publication, #7/235-A Maniyar Street,Near Main Bazar Tadipatri - 515411 ,AnantapurDistrict,Andra Pradesh - 515411 EDITOR B.JAVEED BASHA RNI. NO : APTEL/2022/90211, Cell : 83339 79192 , 83339 75354 , E-mail : akshratimes@gmail.com